PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 65 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు బుధవారం 10జూన్ 2026 వెల -3 పేజీలు -8

## మోదీ పాలనకు 12 ఏళ్లు... అమెరికా సెనేటర్ల నుంచి ప్రశంసల వర్షం

2104 నుంచి ప్రధానిగా కొనసాగుతున్న మోదీ

భారత్ ప్రతిష్ఠను పెంచారని కొనియాడిన అమెరికా చట్టసభ సభ్యులు

25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశారన్న సెనేటర్ కార్నిన్

మోదీ పాలనలో భారత్ రూపురేఖలు మారాయన్న వ్యాపారవేత్తలు

భారత్-అమెరికా సంబంధాలు ఎన్నడూ లేనంతగా బలపడ్డాయని కితాబు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం (12 ఏళ్లు) ఎన్నికైన ప్రధానిగా నిలవడంపై అమెరికా నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా చట్టసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులు మోదీ నాయకత్వాన్ని కొనియాడుతున్నారు. ఆయన హయాంలో భారత్ ప్రపంచ వేదికపై ఉన్నత స్థాయికి చేరడమే కాకుండా, అమెరికాతో సంబంధాలు చారిత్రక స్థాయిలో బలపడ్డాయని వారు పేర్కొంటున్నారు.

# 'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'..

## క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను: మంత్రి లోకేష్

విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం

విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ

కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ

ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి



2



## హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

తెలంగాణకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ

ఈదురుగాలులకు కూలిన చెట్లు, నిలిచిన విద్యుత్ సరఫరా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



తెలంగాణ

నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం

2

## రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర ప్రభుత్వం తరపున అపూర్వ స్వాగతం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం

నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ గారికి ఘన స్వాగతం పలికిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 10, 11 మరియు 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొనేందుకు



2

## నేడు విశాఖకు జగన్.. స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

నిన్న విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం

ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం

ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జగన్

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత



2

విశాఖ

## ఏపీలో ప్రైవేట్ కాలేజీలకు భారీ ఊరట.. రూ.15 లక్షల నిబంధన ఎత్తివేత

ప్రైవేట్ కాలేజీల్లో కొత్త కోర్సులకు రూ.15 లక్షల కార్పస్ ఫండ్ రద్దు

కొత్తగా కాలేజీ పెడితే మాత్రం కార్పస్ ఫండ్ తప్పనిసరి

కోర్సుల అనుమతికి ప్రాంతాల వారీగా కొత్త ఫీజుల విధానం

ప్రతి కాలేజీకి వెబ్‌సైట్, పక్కా సమాచారం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు

నకిలీ పత్రాలు సమర్పిస్తే రూ.లక్ష జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు

అమరావతి

ఏపీలోని ప్రైవేట్ విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలలో కొత్త కోర్సులను ప్రారంభించేందుకు చెల్లించాల్సిన రూ.15 లక్షల కార్పస్ ఫండ్ నిబంధనను రద్దు చేస్తూ ఉన్నత విద్యాశాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దీనివల్ల ఇకపై అదనపు కోర్సులు ప్రవేశపెట్టాలనుకునే యాజమాన్యాలకు ఆర్థిక భారం తగ్గనుంది.

2

## ఏపీ ఈజ్ బ్యాక్-దేశవ్యాప్త చర్చగా మారిన నాయుడు గిరీ

రాష్ట్రానికి వరదలా పెట్టుబడులు... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎంఓయూల ఛేజింగ్

రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిన 800 కంపెనీలు

ప్రాసెస్ లోకి వచ్చిన 68 శాతం ఎంఓయూలు

పెట్టుబడుల సాకారానికి నిత్యం కేంద్రంతో సంప్రదింపులు

ఎంఓయూల అమలుకు ప్రత్యేక నోడల్ అధికారులు... జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో మారుతోన్న ఏపీ ముఖ చిత్రం

ఎంఓయూల అమలును నిరంతరం పర్యవేక్షిస్తోన్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్

అమరావతి,

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. రెండేళ్లల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానంలో తన స్టైల్ మార్చారు. గతానికి భిన్నంగా వెళ్లడం మొదలు పెట్టారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్

2



## హర్మ్యాజ్ జలసంధి వద్ద కుప్పకూలిన అమెరికా హెలికాప్టర్!

హర్ముజ్ జలసంధి సమీపంలో కూలిన యూఎస్ అపాచీ హెలికాప్టర్

ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఇద్దరు సిబ్బంది

పైలట్లు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక ప్రాంతంలో ఘటన

ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్న అధికారులు

ఇరాన్

2



## 'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను: మంత్రి

విశాఖ

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు.

ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. "నిన్న సాయంత్రం 4:10 గంటలకు ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ. 25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు.

ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకున్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు.

గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ. 15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు.

నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి.

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ట్యాంక్ బండ్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

ఈదురు గాలుల ధాటికి రాంనగర్ వీఎస్టీ రోడ్డు, హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ముషీరాబాద్‌తో పాటు నగరంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఆంధ్రా క్రికెటర్లకు ఏసీఏ హెచ్చరిక.. అనధికారిక టోర్నీలు ఆడితే కఠిన చర్యలు!

ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) ఐదో సీజన్‌కు సన్నాహాలు జరుగుతున్న వేళ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తమ రిజిస్టర్డ్ క్రికెటర్లకు కీలక హెచ్చరిక జారీ చేసింది. తమ నుంచి ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా ఎలాంటి అనధికారిక టోర్నమెంట్లలో పాల్గొనవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏసీఏ సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

ఏసీఏ వద్ద రిజిస్టర్ అయిన ఆటగాళ్లు ఎవరైనా సరే, అనధికారిక క్రికెట్ టోర్నీలు లేదా ప్రైవేట్ మ్యాచ్‌లలో (టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్‌లతో సహా) పాల్గొనడంపై నిషేధం ఉందని ఏసీఏ తెలిపింది. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తమ వృత్తిపరమైన హోదాను కాపాడుకోవాలంటే నిబంధనలను తప్పక పాటించాలని సూచించింది.

ఇదిలా ఉండగా, ఏపీఎల్‌ను ఈసారి తొలిసారిగా మూడు వేదికల్లో నిర్వహించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్‌ను బలోపేతం చేయాలని ఏసీఏ లక్ష్యంగా పెట్టుకుంది. విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ పాలకమండలి ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో యువ ప్రతిభను ప్రోత్సహించి, క్రికెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడమే లీగ్ ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు.

ఈ టోర్నీ జూన్ 9 నుంచి 14 వరకు విశాఖపట్నంలో, జూన్ 17 నుంచి 21 వరకు కడపలో, జూన్ 24 నుంచి 30 వరకు మంగళగిరిలో జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని అధికారికంగా ప్రారంభిస్తారని వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని మైదానాల్లో మ్యాచ్‌లు నిర్వహించి, ఆంధ్ర క్రికెట్‌ను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో ఏసీఏ ముందుకెళుతోంది.

# నేడు విశాఖకు జగన్.. స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

నిన్న సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

## ఏపీలో ప్రైవేట్ కాలేజీలకు భారీ ఊరట.. రూ.15 లక్షల నిబంధన ఎత్తివేత

అయితే, ఈ వెసులుబాటు కేవలం ఇప్పటికే ఉన్న కాలేజీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్తగా ఒక ప్రైవేట్ కాలేజీని స్థాపించాలనుకుంటే మాత్రం, నిబంధనల ప్రకారం రూ. 15 లక్షల కార్పస్ ఫండ్ తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

కార్పస్ ఫండ్ రద్దు చేసినప్పటికీ, కొత్త కోర్సుల అనుమతి కోసం ప్రాంతాల వారీగా ప్రత్యేక ఫీజుల విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని ప్రకారం, గిరిజన ప్రాంతాల్లో బీఏ కోర్సు అనుమతికి రూ. 30 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 40 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 50 వేలు చెల్లించాలి. బీఎస్సీ, బీకాం వంటి ఇతర కోర్సులకు వేర్వేరు ఫీజులు వర్తిస్తాయి.

కొత్త మార్గదర్శకాలు.. కఠిన నిబంధనలు

ప్రభుత్వం కొన్ని కొత్త మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. ప్రైవేట్ కాలేజీలను అద్దె భవనాల్లో నిర్వహిస్తుంటే, తప్పనిసరిగా 30 ఏళ్ల లీజు ఒప్పందం ఉండాలి. ప్రతి ఏటా అనుమతిని రెన్యువల్ చేసుకోవాలి. 30 ఏళ్ల కంటే ఎక్కువ కాలం లీజు ఉంటే దానిని సొంత భవనంగానే పరిగణిస్తారు.

పారదర్శకతను పెంచేందుకు ప్రతి కాలేజీ తప్పనిసరిగా తమ వెబ్‌సైట్‌ను నిర్వహించాలని, ప్రతి ఏటా సెప్టెంబర్ 30లోగా పూర్తి సమాచారంతో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. గత మూడేళ్లలో మంజూరైన సీట్లు, ప్రవేశాలు, ఉత్తీర్ణత శాతం, అధ్యాపకుల అర్హతలు వంటి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి. కాలేజీల తనిఖీలకు డేటా అనలిటిక్స్, ఏఐ వంటి ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తామని ఉన్నత విద్యాశాఖ తెలిపింది. ఎవరైనా నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినా లేదా తప్పుడు సమాచారం ఇచ్చినా రూ.లక్ష జరిమానాతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. వరుసగా ఆరేళ్లపాటు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించని కాలేజీల అనుమతులు పునరుద్ధరించబడవని స్పష్టం చేసింది.

## హర్మ్యూజ్ జలసంధి వద్ద కుప్పకూలిన అమెరికా హెలికాప్టర్!

అమెరికా సైన్యానికి చెందిన అపాచీ హెలికాప్టర్ సోమవారం హర్మ్యూజ్ జలసంధి సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని, వారికి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ధృవీకరించారు.

న్యూయార్క్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ట్రంప్, "పైలట్లు క్షేమంగా ఉన్నారు, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు" అని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక నివేదికను మంగళవారం విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రపంచం చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన హర్మ్యూజ్ జలసంధి అత్యంత కీలకమైన ప్రాంతం. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ప్రమాదం సంభవించడం గమనార్హం. ఇది శత్రువుల దాడి వల్ల జరిగిందా లేదా సాంకేతిక లోపం కారణంగా కుప్పకూలిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రాంతంలో ఇరాన్ కార్యకలాపాలను నియంత్రించే విధుల్లో భాగంగానే ఈ హెలికాప్టర్ సేవలందిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఏపీ ఈజ్ బ్యాక్-దేశవ్యాప్త చర్చగా మారిన నాయుడు గిరీ

బిజినెస్ విధానాన్ని అవలంభించింది. ఆ స్పీడుతోనే నాడు కొన్ని కీలక పెట్టుబడులు తెచ్చింది. కియా కార్ల కంపెనీని తెచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా.. ప్రత్యేకించి పెనుకొండ ప్రాంతం రూపు రేఖలు మార్చింది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. దీంట్లో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.. భారీ స్థాయిలో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 800 కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచాయి. ప్రస్తుతం రెండేళ్ల కాలంలో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ఆసక్తి కనబరిస్తే.. వీటి ద్వారా సుమారు 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. వీటిల్లో రూ. 21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఓయూల ద్వారానే వస్తున్నాయి. 2025 ఏడాదిలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు... వివిధ వేదికల మీద.. వివిధ సందర్భాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కలిపి మొత్తంగా రూ. 21.64 లక్షల కోట్లుగా ఉంటే.. వీటి ద్వారా 21.20 లక్షల ఉద్యోగాలు రానున్నాయి.

రికార్డు స్థాయిలో పెట్టుబడులు... పర్ఫెక్ట్ మానిటరింగ్

"ఆంధ్రప్రదేశ్ ఈజ్ బ్యాక్" అనే నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం వైపు చూడటానికే భయపడి, పెట్టుబడులు వెనక్కి తీసుకుని పారిపోయిన కంపెనీలు... నేడు ఏపీ వైపు క్యూ కడుతున్నాయి. ఎంఓయూలు కుదుర్చుకోవడం.. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టేయడమనేది గతంలో జరిగిన వ్యవహారం. ఆ విధానానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంఓయూల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కుదుర్చుకున్న ఎంఓయూలను నిరంతరం మానిటర్ చేసేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా... కుదిరిన ప్రతి ఒప్పందాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, కంపెనీలు క్షేత్రస్థాయిలోకి వచ్చేలా ప్రభుత్వం చేస్తున్న 'ఛేజింగ్' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటే ఏమిటో ఏపీ దేశానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. ఫలితంగానే దేశానికి వచ్చిన ఖీణ×ల్లో 25.3 శాతం ఖీణ×లు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. పెట్టుబడుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం అధికారులకు ప్రత్యేకంగా అప్పగించింది. కేవలం అధికారులుగా కుర్చీలకే పరిమితం కాకుండా... ప్రభుత్వం తరపున మార్కెటింగ్ మేనేజర్లుగా మారి పారిశ్రామికవేత్తల వెంట పడాలి.. వారి సమస్యలను పరిష్కరించి పరిశ్రమలు స్థాపించేలా చూడాలని సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులకు నిర్దేశిస్తూ ఉంటారు. ఎంఓయూల అమలుకు మూడు రీజియన్లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడంతో పాటు, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించారు. ఎంఓయూల విషయంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నిరంతరం ఛేజింగ్ చేస్తుండడం వల్లే వల్లే అతి తక్కువ కాలంలోనే కంపెనీలు సాకారమవుతున్నాయి.

36 రోజుల్లోనే 'ఆమ్కా'.. గూగుల్ కోసం నిబంధనల మార్పు

పెట్టుబడులు, పరిశ్రమలను గ్రౌండ్ చేసే విషయంలో ప్రభుత్వ వేగానికి, పట్టుదలకు ూవీజూ ప్రాజెక్టే నిలువెత్తు నిదర్శనం. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో అడుగుపెట్టి పనులు ప్రారంభించింది. ఆమ్కా విషయంలోనే కాదు.. ఇదే వేగంతో... కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ప్రత్యేక ఫోకస్ పెట్టడం ద్వారా దిగ్గజ సంస్థలన్నీ ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్చించి..

## సినిమా

# ఆయన నటన గురించి మాటల్లో చెప్పలేను: సంయుక్త మీనన్



విజయ్ సేతుపతి నటనను ప్రత్యక్షంగా చూడటం ఓ విభిన్న అనుభూతి అని చెప్పిన సంయుక్త
ఆయన పాత్రలోకి మారే విధానం చాలా సహజంగా ఉంటుందని ప్రశంస
స్లమ్‌డాగ్ చిత్రంలో తనది ఎంతో సవాలుతో కూడిన పాత్ర అని వెల్లడి
దర్శకుడు పూరి జగన్నాథ్ పనితీరు, వేగం అద్భుతమని కితాబు

మలయాళం, తెలుగు చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనతో కలిసి 'స్లమ్‌డాగ్ ' 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ఆమె, విజయ్ నటనను ప్రత్యక్షంగా చూడటం ఒక అద్భుతమైన అనుభూతి అని తెలిపారు. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు, తెరపై చూసేదానికంటే భిన్నమైన శక్తిని తీసుకొస్తారని ఆమె అభిప్రాయపడ్డారు.

విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం గురించి సంయుక్త మాట్లాడుతూ, "నేను విజయ్ సర్‌కు పెద్ద అభిమానిని. ఆయన నటనను దగ్గర నుంచి చూడటం మాటల్లో చెప్పలేను. ఒక పాత్రలోకి ఆయన మారే తీరు చాలా సహజంగా ఉంటుంది. డైలాగ్స్ చెబుతుంటే, అవి నిజంగా తనలో నుంచే వస్తున్నట్లు అనిపిస్తుంది. ఒక సహనటిగా ఆ ప్రక్రియను చూడటం నాకు దక్కిన అదృష్టం" అని వివరించారు.

'స్లమ్‌డాగ్' చిత్రంలో తన పాత్ర గురించి చెబుతూ, "ఇందులో నా పాత్ర చాలా అందమైనది, ఎన్నో విభిన్న కోణాలు ఉంటాయి. నటిగా ఇది నాకు ఒక పెద్ద సవాల్. ఇలాంటి ప్రత్యేకమైన పాత్ర చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది" అని సంయుక్త మీనన్ అన్నారు.

ఈ చిత్ర దర్శకుడు పూరి జగన్నాథ్ పనితీరును కూడా సంయుక్త మెచ్చుకున్నారు. "పూరి సర్ దర్శకత్వం చేసే విధానం చాలా స్టైలిష్‌గా, అందంగా ఉంటుంది. ఆయన సమయానికి షూటింగ్ మొదలుపెట్టి, అనుకున్నదానికంటే ముందే పూర్తి చేస్తారు. ఆయన పనితీరు చూడటం ఎంతో అద్భుతంగా అనిపిస్తుంది" అని తెలిపారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన..
## మదనపల్లి తహసీల్దార్ టి. మాధవి

మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన టి. మాధవి మంగళవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా తహసీల్దార్ టి. మాధవి జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మదనపల్లి మండల పరిధిలోని రెవెన్యూ శాఖ పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు,జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సూచించిన మేరకు మదనపల్లి మండలం, అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణ, వాల్టా చట్టాన్ని సమగ్రంగా అమలు చేయడం, అక్రమ ఇసుక, మట్టి రవాణాను నిషేధించడం, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయడం, విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సర్టిఫికెట్లను వెంటనే అందజేసేలా అన్ని చర్యలు తీసుకుంటానని తాహసిల్దార్ మాధవి తెలియజేశారు.

# ఉద్యమాలకు సన్నద్ధం కావాలి

**-ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం**

**-ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి -యుటిఎఫ్**

**మాట్లాడుతున్న యుటిఎఫ్ పూర్వపు సహా అధ్యక్షురాలు నాగమణి**

ఎమ్మిగనూరు,(కింగ్ )

రాబోయే విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేయడంతో పాటు ఉపాధ్యాయ, ఉద్యోగ హక్కుల కోసం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. మంగళవారం రోజు ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గురుకుల బాలికల విద్యాలయం నందు జరుగుతున్నటువంటి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మినూరు మండల అధ్యక్షుడు ఆరెకంటి భాస్కర్ మరియు యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర సహధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనునది పవిత్రమైనదని అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పట్ల ఉన్నదని అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి ఆర్థిక బకాయిలు మరియు పిఆర్సి సాధించడం కోసం ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



అలాగే ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకమైన టెట్ పరీక్ష నిర్వహించాలని, ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి తప్పించి ఉపాధ్యాయుల సేవలను ప్రశాంత వాతావరణంలో వినియోగించుకొని ప్రభుత్వ రంగాన్ని కాపాడేందుకు కృషి చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వంపై ఉపాధ్యాయులు ఉద్యమానికి సిద్ధమయ్యే సమయం ఆసన్నమైందని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు జిల్లా కార్యదర్శిలు బాబు కవులన్న నందవరం మండల అధ్యక్షులు వెంకటరాముడు నందవరం మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎమ్మిగనూరు మండల కార్యదర్శులు ఎరుకల కృష్ణ,రాజన్న, విక్టోరియా,హారతి మహేశ్వరి,కృష్ణారావు,గోవిందరావు నరసప్ప,భార్గవరావు,అరుంధతి యుటిఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు అబ్దుల్ రెహమాన్, లక్ష్మన్న భాగ్యరాజ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా.

## పీలేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్యనేత..

## ఏపీ ఎండీసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్..

# " హరీష్ రెడ్డి" పుట్టినరోజు వేడుకలు..

## తరలివచ్చిన పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజానీకం.

**వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,**


**కార్యకర్తలు, అభిమానులు.**

**మదనపల్లిలో హరీష్ రెడ్డి ఇంటి వద్ద**

**నెలకొన్న జనసందడి..**

మదనపల్లి ,(కింగ్ )







పీలేరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్యనేత, ఏపీ ఎండీసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మదనపల్లి పట్టణం, ఎన్వీఆర్ లేఅవుట్ లోని హరీష్ రెడ్డి ఇంటి వద్ద మంగళవారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని వందలాదిమంది వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తరలివచ్చారు. నియోజకవర్గంలోని పీలేరు పట్టణం, పీలేరు రూరల్ మండలం, కలికిరి, కలకడ, కె.వి పల్లి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల భారీ స్థాయిలో వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి తమ అభిమాన నాయకుడు హరీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు తన ఇంటి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు నుండి జన్మదిన శుభాకాంక్షలు అందుకున్నారు. కేక్ కటింగ్ నిర్వహించి ఒకరినొకరు తినిపించుకున్నారు. పూలమాలలు వేసి శాలవులతో సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిత్యం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఇతర వైసీపీ ముఖ్య నాయకులు నుండి సెల్ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు అందుకున్నారు. ఎంతో వేడుకగా, వైభవంగా జరిగిన హరీష్ రెడ్డి జన్మదిన కార్యక్రమానికి భారీ స్థాయిలో తరలివచ్చిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. అదేవిధంగా హరీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అనాధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించారు.

# బిర్సా ముండా 126వ వర్ధంతి

## ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో నివాళులు

విశాఖపట్నం,(కింగ్ )



బిర్సా ముండా 126వ వర్ధంతి సందర్భంగా, ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యాలయంలో నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించాము. ౹ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం, గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను, అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు.౹ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టి మోర్చా జనరల్ సెక్రటరీ మురళి మోహన్ రాజు,రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి దానేశ్వరరావు, జిల్లా మీడియా కన్వీనర్ టి కోటేశ్వరరావు మరియు వివిధ మోర్చా అధ్యక్షులు మరియు జిల్లా పదాధికారులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లేరుకు ఇది తొలి అడుగు కాదు చివరి అడుగు

## ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

( కైకలూరు),(కింగ్ )




కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్ లో కొల్లేరుకు శాశ్వత పరిష్కారం దిశగా తొలి అడుగు కార్యక్రమం భలే యేసు రాజు అధ్యక్షతన సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ

కొల్లేరు సమస్య అనేది ఒకరి చేతిలో లేదు ఒకరి చేతిలో ఉంటే చంద్రబాబు ఎప్పుడో చేసేసేవారు కేంద్ర కమిటీ లో భూపేంద్ర యాదవ్ మనకు చాలా అనుకూలంగా ఉన్నారు ఇస్తే అది విజయవంతం అవుతుంది సుకుమార్ కమిటీ వేసిన తర్వాత పక్షులు మాత్రమే కాదు కొల్లేరులో మనుషులు కూడా బ్రతకాలి అని కమిటీ వారు నిర్ధారించారు కొల్లేరు కి శాశ్వత పరిష్కారం అవుతుందని పూర్తి నమ్మకంతో ఉన్నాం ఈ ప్రపోజల్లో దాదాపు 14,500 ఎకరాలు జరా అయితే భూములు ఉన్నాయి డిఫామ్ పట్టాలు పర్యావరణానికి ఇబ్బంది లేకుండా చేసి వారికి కేటాయించడం జరుగుతుంది సుప్రీంకోర్టులో 2025 మొదటిసారిగా పక్షులతో పాటు మనుషులు బతకాలని తీర్పు ఇవ్వడం జరిగింది ఒక్క డి ఫామ్ పట్టాలను త్వరలోనే తేలుస్తాం. దీనిలో అందరి సహాయ సహకారాలు ఉన్నాయి ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ అలాగే ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులు మాట్లాడి తప్పనిసరిగా కొల్లేరు శాశ్వత పరిజ్ఞానం చేయాలని చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు నేను పెద్దింట్లమ్మ సాక్షిగా ప్రమాణ చేసి కొల్లేరుకి శాశ్వత పరిష్కారం తీసుకొస్తాను అని చెప్పడం జరిగింది కానీ అప్పుడు నాకే నమ్మకం కుదరలేదు కానీ ఇప్పుడు 100కు 100% కొల్లేరు పరిష్కారం దొరుకుతుంది ఉప్పుటేరు ప్రక్షాళన కూడా జరుగుతుంది కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చేస్తాం అంతేకాకుండా కొల్లేరు ప్రజలకు తీపి నీరు అందించే కార్యక్రమం కూడా జరుగుతుంది పోలవరం పూర్తయితే తమ్మిలేరు దగ్గర సుయిస్ వర్క్ జరుగుతుంది 2027 నాటికి కొల్లేరు తీపి నీరు వస్తుంది వెంగళరావు గారు ఇచ్చిన అన్ని సొసైటీలకు అందరికీ న్యాయం చేస్తాం పర్యావరణవేత్తలకు ఎవరికి ఇబ్బంది లేకుండా 20,000 ఎకరాలు కొల్లేరుకి శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ విట్టల్ రావు శాసన మండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి ఏం సి చైర్మన్ త్రినాధరాజు కైకలూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాధాకృష్ణ టిడిపి పార్టీ కోక్ కన్వీనర్వీరమల్లు నరసింహారావు

అలాగే ఏలూరు జిల్లా అటవీశాఖ అధికారి త్రిమూర్తులు ఏలూరు జిల్లా ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న ఇంకా కోటమ్మ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై ఎం.వి.వి. ప్రసాద్ దిగ్భ్రాంతి

కొయ్యూరు ,(కింగ్ )



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన విషాదకర దుర్ఘటనలో విధి నిర్వహణలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటన అత్యంత బాధాకరమైనది అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి వి ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని వారి కుటుంబాలకు ఈ కష్టకాలంలో మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను అని అలాగే, గాయపడిన కార్మికులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

విశాఖపట్నం,(కింగ్ )






రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణికుమారి,వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం ఈరోజు సీతమ్మధార రాధాకృష్ణ కళ్యాణ మండపంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు గారు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ,రాజకీయ మేధావులు,రాజకీయ విశ్లేషకులు,ప్రొఫెసర్లు,డాక్టర్లు,లాయర్లు,ఉన్నత విద్యావేత్తలు,పారిశ్రామిక వేత్తలు,మాజీ కార్పొరేటర్లు మొల్లి లక్ష్మీ,కోరుకొండ వెంకట స్వాతి దాసు,మువ్వల లక్ష్మీ,అక్కరమాని రోహిణి,పార్టీ ప్రతినిధులు పల్లా దుర్గారావు,మువ్వల సురేష్,ఉమ్మిడి దాసు,రామన్న పాత్రుడు,పి.వి నారాయణ,గూడపాటి విక్టర్,వానపల్లి ఈశ్వరరావు,బెవరా జగదీశ్,పీతల మహేష్,బోర కుమార్ రెడ్డి,బోణి శివరామకృష్ణ, మార్కండేయులు,పీలా ప్రేమ్ కిరణ్,ఎన్.వెంకట్(ఎ.యు),పులగం శ్రీనివాసరెడ్డి,,మొల్లి హేమంత్,కణితి మరియదాసు,చొల్లంగి నాగేశ్వరరావు,పలికిల నీలారెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,సూరాడ వెంకటలక్ష్మి,సంపంగి సురేష్,మొల్లి వెంకటరమణ,మధుసూదన రెడ్డి,,మీసాల ప్రదీప్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలారు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిడ్డి ఈశ్వరి

కొయ్యూరు ,(కింగ్ )



పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి , మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి కొయ్యూరు మండలం బాలారం పంచాయితీ బాలారం గ్రామంలో పర్యటించనున్నారు 50 లక్షలతో చెరువు మంజూరు చేసిన ఇంఛార్జి గిడ్డి ఈశ్వరి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు అని ఈ యొక్క కార్యక్రమానికి ప్రజలు అందరూ హాజరవ్వాలని మండలం కూటమి నాయకులు కోరుతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకుస్థాపన తర్వాత కొయ్యూరు మండల అధ్యక్షులు కాకూరి చంద్రరావు ఆధ్వర్యంలో బాలారం పంచాయతీలో మండల పార్టీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమానికి చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొయ్యూరు కోపరేటివ్ చైర్మన్ డైరెక్టర్లు క్లస్టర్ ఇన్చార్జిలు. యూనిట్ ఇంచార్జీలు. బూత్ కన్వీనర్లు. తాజా మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము అని మండల టీడీపీ నాయకులు తెలిపారు

# రాజ్యసభ ఎంపీ గా చింతకాయల విజయ్ ఎన్నిక ద్వారా కేడర్ కు మరింత నమ్మకం

కొయ్యూరు ,(కింగ్ )




నిబద్ధత, నిజాయితీ కలిగిన చింతకాయల విజయ్ రాజ్యసభ ఎంపీ గా ఎన్నిక టీడీపీ యువ క్యాడర్ కు మరింత నమ్మకం పెంచుతుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన రాజ్యసభ ఎంపీ గా ఎన్నిక కాబోతున్న చింతకాయల విజయ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీఎల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన గంటా

విశాఖపట్నం,(కింగ్ )





ఏసీఏ – వీడీసీఏ స్టేడియంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. సింహాద్రి వైజాగ్ లయన్స్, కాకినాడ కింగ్స్ తలపడిన మొదటి రోజు మ్యాచ్ లో టాస్ వేశారు. ఈ రెండు టీంలతో పాటు తుంగభద్ర వారియర్స్, కాపిటల్ అమరావతి రాయల్స్, విజయవాడ సన్ షైనర్స్, భీమవరం బుల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ టీంలు పాల్గొంటున్నాయి. ఈనెల 30 వ తేదీ వరకూ విశాఖపట్నం, కడప, మంగళగిరిలలో ఏపీఎల్ మ్యాచ్ లు క్రికెట్ ప్రియులకు వినోదం అందించనున్నాయని గంటా ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ఐపీఎల్ మాదిరిగా ఏపీఎల్ ను కూడా ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్, ఎమ్మెల్యే సుజయ్ కృష్ణ రంగారావు, టీమిండియా టీ 20 మాజీ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరిగిన ఘోర ప్రమాదానికి బాధ్యులను కఠినంగా శిక్షించాలి.

## కేంద్రం ప్రకటించిన నష్ట పరిహారంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదనంగా 30 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి బొండా యల్లాజీరావు ఃఊఝఖ-- జనరల్ సెక్రటరీ

పరవాడ ,(కింగ్ )

విశాఖ స్టీల్ ప్లాంట్ లో నిన్న జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన కార్మిక సోదరుల మృతికి తీవ్ర సంతాపం తెలియజేస్తున్నాను. ఇది ప్రమాదం మాత్రమే కాదు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన హత్యలు. దీనికి బాద్యులయిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి వచ్చి మరణించిన వారి కుటుంబ సభ్యులకు, అదేవిదంగా క్షత గాత్రులకు,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి వర్యులు కుమారస్వామి, శ్రీనివాసరాజు,రామ్మోహన్ నాయుడు,ఎంపీ శ్రీభరత్ లకు ధన్యవాదములు. అదేవిదంగా డిప్యూటీ సి ఎం శ్రీ పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు లోకేష్, అనిత కి మరియు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కి కూడా ధన్యవాదములు. కేంద్రం ప్రకటించిన నష్ట పరిహారంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చనిపోయిన వారి కుటుంబంనకు 30 లక్షలు, క్షత గాత్రుల కుటుంబాలకు 10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాడ్ చేస్తున్నాను. ఎన్ని కష్టాలు ఎదురైనా, జీతాలు పూర్తిగా రాకపోయినా, కనీస సౌకర్యాలు కూడా లేకపోయినా అకుంటిత దీక్షతో ఉత్పత్తి, ఉత్పాధకాలలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పని చేస్తున్న కార్మిక సోదరులకు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరుకుంటూ, మరణించిన, క్షత గాత్రుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి, నివాళు లు అర్పిస్తున్నాను. బొండా యల్లాజీరావు జనరల్ సెక్రటరీ డెమోక్రట్ స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్



# యువతను వ్యసనాల నుంచి దూరం చేయడమే లక్ష్యంగా నాతవరం ప్రీమియర్ లీగ్ (NPL) ప్రారంభం

నాతవరం, ,(కింగ్ )

విశాఖపట్నం రేంజ్ ఐజీ శ్రీ గోపీనాథ్ జెట్టి గారు, అనకాపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ తుహిన్ సిన్హా గారు, నర్సీపట్నం డిఎస్పి శ్రీ పి. శ్రీనివాసరావు గారు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 100 డేస్ యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ లో భాగంగా, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల కింద నాతవరం ఎస్సై వై. తారకేశ్వరరావు ఆధ్వర్యంలో నాతవరం ప్రీమియర్ లీగ్ (ఛీూ) క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు.




ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ గారు, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర,
ఎంపీడీవో ఎం.ఎస్. శ్రీనివాస్, నాతవరం టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం, పీఏసీఎస్ చైర్మన్

ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్ కప్‌ను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సింగంపల్లి సన్యాసిదేముడు, అంకంరెడ్డి నానిబాబు, గవిరెడ్డి నాగన్నదొర, పిన్నిరెడ్డి జోగారావు తదితర ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, మద్యం, ఆన్‌లైన్ గేమింగ్, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు(మరి ముఖ్యంగా గంజాయి రహిత గ్రామాలుగా రూపుదిద్దడానికి యువత ఇలాంటి టోర్నమెంట్స్ ద్వారా పాల్గొని గ్రామంలోని యువకులను సన్మార్గంలో మాదకద్రవ్యాలకు దూరంగా తీసుకెళ్ళుటకు కృషి చేయాలని) పోలీసు శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం మంచి మార్పు తీసుకు వస్తుందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి ల

# జూన్ 15వ తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు జరగబోవు ఇంటింటి సర్వే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-

## ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కుంచె జ్ఞాన వేణి

విశాఖపట్నం,(కింగ్ )

భారత ఎన్నికల అధికారి మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జూన్ 15వ తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఇంటింటి ఓటర్ల సర్వే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించబోవు సందర్భంగా, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు సూపర్వైజర్లకు బి ఎల్ వో లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈరోజు సీతమ్మధార తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బిఎల్ఓ ల శిక్షణా కార్యక్రమానికి ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి పాల్గొన్నారు .







జూన్ 13 14 వ తేదీల్లో బిఎల్వోలతోపాటు ఆయా పార్టీలకు సంబంధించిన బిఎల్ఎ బి ఎల్ ఏ లు కూడా ప్రతి ఓటరుకు అన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారు. సదర్ ఓటర్లు ఆ ఫారాన్ని నింపి వారి ఫోటోతో పాటు తక్షణమే వారికి సమర్పించవలసి ఉంటుంది .

ఏంజెమిరేషన్ ఫారం లో వాటర్ పుట్టిన తేదీ ఎపిక్ నెంబర్ ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్ వారి తల్లిదండ్రుల వివరాలు నింపి తక్షణమే బి ఎల్ వో లకు అందజేయాలని ఇందుకు ఓటర్లందరూ సహకరించాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

జూన్ 15వ తేదీ నుండి నెల రోజులు పాటు నిర్వహించే ఇంటింటి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఓటర్లందరూ వారి సహకారాన్ని అందించి కొత్తగా నమోదు చేసుకోవడం తప్పుల సవరణ, వేరే కాన్స్టెన్సీ గాని వేరే జిల్లాకు గాని వెళ్ళిన వాళ్ళు ఆ వివరాలు తెలియజేస్తూ సంబంధిత ఫారాలు నింపి సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ అందించినటువంటి కిట్లను గొడుగు టోపీ వాటర్ బాటిల్ తదితర 17వస్తువులు ప్రతి బిఎల్ఓ కు అందించారు. రాజకీయ నాయకులందరూ. వారికి సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లతో సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీతమ్మధార తాసిల్దార్ ప్రసాద్ ఎలక్షన్ డిటి ఛాయా రెడ్డి ఎలక్షన్ సీనియర్ సహాయకుడు షేక్ ఇబ్రహీం ఎన్నికల సూపర్వైజర్లు బిఎల్వోలు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైఫల్యాలను నిలదీద్దాం.

## మాజీ ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ /అనకాపల్లి జిల్లా

చంద్రబాబు నేతృత్వం లో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల అయినా ప్రజలకు ఎటువంటి మేలు చేయకపోగా అనేక రకాలగా ఇబ్బందులకు గురిచేస్తూ మోసం చేస్తున్నారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గొలుగొండ లో ముఖ్య నాయకుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో గణేష్ పై విధం గా మాట్లాడుతూ కూటమి పార్టీలు అధికారం చేపట్టి నప్పటనుండి చేసిన మోసాన్ని నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో విరివిగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. తప్పుడు హామీలతో ప్రభుత్వం ఏర్పాటుచేసి ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేశారని గణేష్ ఆరోపించారు.అందుకు నిరసనగా ఈ నెల 12 వ తేదీన జరుగు ర్యాలీ లో కార్యకర్తలు బారీగా పాల్గొని ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపి ప్రభుత్వం లో కదిలిక తెద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లోతుల సుజాత మండల పార్టీ అధ్యక్షులు పాణి శాంతారావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ

## విశాఖ ఉక్కు కర్మాగార ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి నారా లోకేష్.

విశాఖపట్నం.,(కింగ్ )

.విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు..కేజిహెచ్ మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతోన్న బాధితులను ఆయన మంగళ వారం పరామర్శించారు...అనంతరం స్టీల్ ప్లాంట్ లో ప్రమాద స్థలాన్ని పరిశీలించారు....ఈ పర్యటనలో కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, హోంమంత్రి మండల పూడి అనిత, విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,
లు వున్నారు...అనంతరం అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి లోకేష్, ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించిందన్నారు. ఘటన జరిగిన కొద్ది సేపటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సమాచారం అందించడంతో పాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి ప్రకటించిన రూ.25 లక్షల ఆర్థిక సాయాన్ని త్వరితగతిన అందించే చర్యలు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం సంక్షోభంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంతో నిరంతర చర్చలు జరిపి కర్మాగారానికి ఊరట కల్పించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. కర్మాగార పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి గతంలోనూ, ప్రస్తుతం కూడా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కారణాలను నిర్ధారించేందుకు నిపుణుల కమిటీ సమగ్ర విచారణ నిర్వహిస్తోందని, కమిటీ నివేదిక వచ్చిన తర్వాతే తుది నిర్ణయాలు, వ్యాఖ్యలు చేయడం సముచితమని చెప్పారు. వాస్తవాలు బయటకు రాకముందే ఊహాగానాలు, అపోహలు సృష్టించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా స్పందిస్తోందని, ప్రజల ప్రాణాలు, భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి తెలిపారు. ప్రతి ఘటనను ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్నతస్థాయిలో సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మరింత బలోపేతం చేసి, గత వైభవాన్ని తిరిగి తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ అన్నారు. ఇప్పటికే కేంద్రం సహకారంతో భారీ ఆర్థిక ప్యాకేజీ, బకాయిల చెల్లింపులు, కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణ వంటి చర్యల ద్వారా కర్మాగారం స్థిరీకరణ దిశగా ముందుకు సాగుతోందని వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోవడం మా ఉద్దేశం కాదు. కేవలం ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోవడం మా ఉద్దేశం కాదు. బాధిత కుటుంబాలకు దీర్ఘకాలిక భరోసా కల్పించడం, వారి పిల్లల భవిష్యత్తును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత“ అని మంత్రి స్పష్టం చేశారు.

ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించేందుకు ముగ్గురు సీనియర్ నిపుణులతో కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించిందన్నారు. కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కార్మికులతో మాట్లాడి, సాంకేతిక అంశాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. నివేదిక ఆధారంగా భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన కార్మికులను పరామర్శించిన సందర్భంగా, ఒక కార్మికుడు “మమ్మల్ని మాత్రమే కాదు, విశాఖ ఉక్కును కూడా కాపాడండి“ అని కోరిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. విశాఖ ఉక్కుపై కార్మికులకు ఉన్న అనుబంధం, భావోద్వేగం తనను కదిలించిందన్నారు. ఉత్తరాంధ్రలో భారీ పెట్టుబడులు, డేటా సెంటర్లు, ఐటీ, తయారీ పరిశ్రమలు వస్తున్న నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయించిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తోందని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావడం, కార్మికుల సంక్షేమాన్ని కాపాడడం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఎన్డీఏ ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# భూ రికార్డుల శాస్త్రీయ ఆధునికీకరణకు రీ-సర్వే ను వేగవంతం చేయండి:

**౹రైతుల భాగస్వామ్యం, ఆమోదంతోనే భూ సరిహద్దుల నిర్ధారణ.౹జనవరి నాటికి రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.**

**౹బ్లాక్‌చెయిన్ సాంకేతికత, డైనమిక్ క్యూఆర్ కోడ్‌లతో పారదర్శకమైన కొత్త పాస్ పుస్తకాల పంపిణీ.**

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి**




౹అమలాపురం, ,(కింగ్ )
జిల్లాలో భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన రీ–సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతుల్లో అమలు చేయాలని కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు.౹మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22–ఎ భూములు, రీ–సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, అటవీ భూములు, గృహవసతి తదితర అంశాల పురోగతిపై ఉన్నతాధికారులు జిల్లాల వారీగా సమీక్షించారు.౹వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతుల భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తూ, వారి సమక్షంలో వారి ఆమోదంతోనే భూ సరిహద్దులను నిర్ధారించాలన్నారు సర్వే ప్రక్రియలో ప్రతి అడుగులోనూ రైతుల ప్రమేయం తప్పనిసరన్నారు.౹ఆధునిక సాంకేతికత వినియోగంతో భూ సరిహద్దులు పక్కాగా ఉండేలా అత్యాధునిక రోవర్లను వినియోగించాలన్నారు. రికార్డుల భద్రత కోసం బ్లాక్ చెయిన్ టెక్నాలజీని, భూ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు పాస్ పుస్తకాలపై డైనమిక్ క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రానున్న జనవరి నాటికి జిల్లాలో రీ–సర్వే ప్రక్రియను సంపూర్ణంగా ముగించి, రైతులకు సురక్షితమైన కొత్త పాస్ పుస్తకాలను అందించాలన్నారు.ప్రస్తుత నెలలో 8 గ్రామాలు, వచ్చే నెల నాటికి 18 గ్రామాల రీ–సర్వే డేటాను సిద్ధం చేసి సమర్పించాలన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి రోజూ కనీసం రెండు గంటల సమయాన్ని రీ–సర్వే పనుల పర్యవేక్షణకు కేటాయించాలన్నారు. రాజోలు, ముమ్మిడివరం, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. సర్వే ప్రక్రియ చివరి దశకు చేరుకున్న తరుణంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతి గ్రామానికి సంబంధించిన సర్వే డేటాను నిశితంగా పరిశీలించి ఆమోదించాల్సి ఉ ంటుందన్నారు. భూములకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వాటిని గ్రామ సభల ద్వారా తక్షణమే పరిష్కరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యాప్‌లలో విస్తీర్ణ లోపాలు, తప్పులను సరి చేసే పూర్తి బాధ్యత గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులదేనన్నారు. రైతుల నుంచి ఇ–కేవైసీ ప్రక్రియ ద్వారా తుది ఆమోదం తీసుకున్న తర్వాతే, భూ హక్కుల తుది రికార్డును జిల్లా గెజిట్‌లో అధికారికంగా ప్రచురించి, గ్రామ సభల ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి, డిఆర్ఓ వి .సుబ్బారావు, ఆర్డీవోలు జి .మమ్మీ, జీ.వి.వి సత్యనారాయణ, ఏ.సరళావతి జిల్లా అటవీ శాఖ అధికారి ఎం. వి.ప్రసాద రావు, సర్వేన ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. కే.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణపై అవగాహన పెంచుకోవాలి...

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం...**



కొత్తపేట ,(కింగ్ )
ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఉదయం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో, సాయంత్రం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రధానంగా బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలని, "సర్" అనేది ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని బూత్ కమిటీ ఇన్చార్జిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల లిస్టులను పరిశీలించి అర్హులైన ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని కోరారు. ప్రతిఒక్క ఓటరు చేత ఫారం–2 సక్రమంగా పూర్తి చేయించి సమర్పించాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు కోల్పోకుండా చూడాలని, అందుకు బీఎల్ఏలు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు, కో ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు,బూత్ లెవెల్ ఏజెంట్స్ పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు -2027కు వినూత్న పర్యాటక ప్రణాళికలు రూపొందించాలి

**టూర్ అండ్ ట్రావెల్స్, టూరిజం ప్రతినిధులతో కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష**




రాజమహేంద్రవరం ,(కింగ్ )
గోదావరి పుష్కరాలు ▪ 2027 సందర్భంగా జిల్లాకు వచ్చే యాత్రికులు, పర్యాటకులకు మెరుగైన అనుభూతిని అందించేందుకు సమగ్ర పర్యాటక ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. మంగళవారం బొమ్మూరు కలెక్టరేట్‌లో టూర్ అండ్ ట్రావెల్స్, టూరిజం, క్యాబ్ అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పుష్కరాల నేపథ్యంలో పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లాలో ప్రస్తుతం పర్యాటకుల ప్రయాణ ధోరణి ఎలా ఉందో, ప్రజలు వ్యక్తిగత కార్లను ఎక్కువగా వినియోగిస్తున్నారా లేదా ఇతర రవాణా సౌకర్యాలను ప్రాధాన్యత ఇస్తున్నారా, ఏయే సీజన్లలో పర్యాటక రద్దీ అధికంగా ఉంటుందో, ఉమ్మడి తూర్పు–పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ఎంతమంది ఇతర ప్రాంతాలకు పర్యాటక ప్రయాణాలు చేస్తున్నారో, వారు ఎక్కువగా సందర్శిస్తున్న ప్రాంతాలేమిటో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పుష్కరాల సందర్భంగా జిల్లాలో రూపొందించిన పర్యాటక ప్యాకేజీలు వాస్తవ పరిస్థితులకు ఎంత మేరకు అనుగుణంగా ఉన్నాయో ప్రతినిధుల అభిప్రాయాలను కోరారు. ఎక్కువ మంది పర్యాటకులు జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించేలా ఎలాంటి ప్యాకేజీలను రూపొందిస్తే ప్రయోజనకరంగా ఉంటుందో సూచనలు ఇవ్వాలని, వాటిని అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉ ందని తెలిపారు. ఈ విషయంలో టూర్ అండ్ ట్రావెల్స్ సంస్థలతో భాగస్వామ్యంగా పనిచేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాజమహేంద్రవరం కేంద్రంగా మారేడుమిల్లి, పాపికొండలు, దిండి, పంచారామ క్షేత్రాలు, ఇతర ప్రముఖ దేవాలయాలు, ప్రకృతి అందాల ప్రాంతాలను అనుసంధానిస్తూ కొత్త టూరిస్ట్ సర్క్యూట్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే సంప్రదాయ గోదావరి వంటకాలతో కూడిన ప్రత్యేక ఆహార అనుభవాలు, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసే "ఎక్స్‌పీరియన్స్ టూరిజం"ను ప్రోత్సహించేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాలని ప్రతినిధులను కోరారు.

ఈ సందర్భంగా క్యాబ్ అసోసియేషన్ ప్రతినిధులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, జాతీయ రహదారుల వద్ద జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాల సమాచారంతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. అలాగే గోదావరి జిల్లాల పర్యాటక విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్రత్యేకంగా ఒక "టూరిజం అంబాసిడర్"ను నియమించాలని టూరిజం, ట్రావెల్స్ ప్రతినిధులు ప్రతిపాదించారు. పుష్కరాల సందర్భంగా పర్యాటక రంగ అభివృద్ధికి వినూత్న ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలతో ఒక వారం రోజుల్లో ముందుకు రావాలని కలెక్టర్ ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వం, పర్యాటక రంగ భాగస్వాములు, స్థానిక సంస్థల సమన్వయంతో పుష్కరాలను ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక పరంగా దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన ఉత్సవంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో టూరిజం ఆర్డీ ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లటూరిజం అధికారి పి వెంకటాచలం, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఆర్టిసి జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం వై ఎస్ ఎం మూర్తి, జిల్లా దేవాదాయ అధికారి ఈ వి సుబ్బరావు, డి ఆర్ డి ఎ పిడి బి. నగేష్, మెప్మా పిడి, ఇతర అధికారులు యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను అత్యంత ప్రేమ, శ్రద్ధతో చూసుకోవాలి

**326 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ**

**ఘనంగా నిర్వహించిన సమగ్ర శిక్ష సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం ,(కింగ్ )
ప్రత్యేక అవసరాలు (దివ్యాంగులు) గల విద్యార్థులను అత్యంత ప్రేమ, శ్రద్ధతో ఆదరించి వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. మంగళవారం భీమవరం పట్టణంలోని పిపి రోడ్‌లో ఉన్న ప్రత్యేక మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో పాఠశాల విద్య సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం"లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు సమాజానికి అమూల్యమైన సంపద అని, వారి శారీరక పరిమితులు వారి ప్రతిభను ఎప్పటికీ అడ్డుకోలేవని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ స్వప్నాలను సాకారం చేసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం విద్య, వైద్యం, పునరావాసం, సహాయక పరికరాలు, ప్రత్యేక శిక్షణ తదితర రంగాల్లో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తూ పిల్లల సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న దివ్యాంగుల పాఠశాలలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు.

సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్ మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సహిత విద్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 19 మండలాల్లో భవిత కేంద్రాలు నిర్వహిస్తున్నామని, ఆర్పీడబ్ల్యూడీ చట్టం ▪ 2016 ప్రకారం 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల మానసిక, బధిర, అంధత్వం, శారీరక తదితర 21 రకాల వైకల్యాలు గల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగ పిల్లల ప్రజ్ఞా స్థాయిలకు అనుగుణంగా విద్యాబోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో సమగ్ర శిక్ష ద్వారా రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్, హెచ్‌బీఈ అలవెన్స్, గర్ల్స్ స్టైఫండ్ తదితర పథకాల కింద రూ.61 లక్షలను నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను క్షేత్రస్థాయిలో గుర్తించి, వైద్య నిపుణులు మరియు ప్రత్యేక విద్యా నిపుణుల సూచనల మేరకు వారికి అవసరమైన సహాయక పరికరాలను ఎంపిక చేసి అందిస్తున్నామని తెలిపారు. ఈ పరికరాలు విద్యార్థుల విద్యాభ్యాసాన్ని సులభతరం చేయడంతో పాటు వారి దైనందిన జీవితంలో స్వతంత్రతను పెంపొందించేందుకు దోహదపడతాయని వివరించారు. అనంతరం నిర్వహించిన ఉచిత సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో 326 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డిజిటల్ హియరింగ్ ఎయిడ్స్, కమోడ్ వీల్‌చైర్లు, వీల్‌చైర్లు, టీఎల్ఎం కిట్లు, క్రచ్‌లు, ట్రైసైకిళ్లు, స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్లు, బ్రెయిల్ కిట్లు తదితర పరికరాలను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి తల్లిదండ్రుల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం విశేషంగా ఆకట్టుకుంది. తమ పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా నిలవడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారి కలలకు కొత్త రెక్కలు తొడిగే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. కార్యక్రమ ప్రాంగణం చిన్నారుల ఆనంద కేరింతలు, తల్లిదండ్రుల సంతోషం, ఉపాధ్యాయుల అభినందనలతో ప్రత్యేక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష డిటిసిలు దీవెనమ్మ, చంద్రశేఖర్, ఎంఈఓలు, సమగ్ర శిక్ష అభియాన్ అకౌంట్స్ అధికారులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లా లో జూన్ 10 నుంచి 14 వరకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విస్తృత పర్యటన

రాజమహేంద్రవరం ,(కింగ్ )
రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి జూన్ 10 నుంచి 14 వరకు తూర్పు గోదావరి జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమావేశాలు, తదితర కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. జూన్ 10 (బుధవారం) ఉదయం 9.30 గంటలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా రాజమహేంద్రవరంలోని ఏవీ అప్పారావు జంక్షన్ సమీపంలోని రామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అనంతరం ఉ దయం 10.30 గంటలకు వి.ఎల్.పురంలో నిర్మించనున్న ప్రతిష్ఠాత్మక మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం (ఎరీనా ▪ 2) శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.15 గంటలకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై నిర్వహించే సమీక్షా సమావేశానికి హాజరవుతారు. జూన్ 11 (గురువారం) ఉదయం 8.30 గంటలకు మధురపూడి విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం వెదురుపాకలో గాడ్ కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియ జేస్తారు.

జూన్ 12 (శుక్రవారం) రాజమహేంద్రవరం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలు, దేశాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలపై మీడియా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కొవ్వూరులో విశిష్ట వ్యక్తులను కలిసి పలు అంశాలపై చర్చిస్తారు. జూన్ 13 (శనివారం) చెరుకూరి గార్డెన్స్‌లో నిర్వహించే హాల్ మీటింగ్‌లో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉ ద్దేశించి ప్రసంగిస్తారు.

జూన్ 14 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను నేరుగా ఎంపీకి అందజేయవచ్చు అని ఎంపీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలియ జేయడం జరిగింది.

# డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలపై భారాలు మోపడం పనిగా పెట్టుకుంది

## సిపిఎం పార్టీ , ప్రజా సంఘాలు




కోవెలకుంట్ల:,(కింగ్ )

కోవెలకుంట్ల పట్టణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజలపై పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ధరలు ,ఎరువుల ధరలు ఇతర బారాలు మోపుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామపంచాయతీ సర్కిల్ నందు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సుధాకర్ ,పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీం బాషా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే సుబ్బరాయుడు ,రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఓబులేసు, యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశం ,రిటైర్డ్ ఏపీవో గంగన్న , దళిత సంఘం రాష్ట్ర నాయకులు మధుబాబు, రామసుబ్బయ్య, దేవరాజు, ఆటో యూనియన్ నాయకులు రఘు లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, సామాన్య ప్రజలపై వివిధ రకాలుగా భారాలు మోపి చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రం పెంచుతున్న పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు ,ఎరువుల ధరలు నియంత్రణలో పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు కలుపుకొని ప్రజలతో మమేకమై పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని వారు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు రాములమ్మ, త్యాగరాజు, రామకృష్ణ ,శ్రీకాంత్ ,నరసింహులు, రమేషు ,రాజు, మురళి ,ప్రమిలమ్మ అచ్చమ్మ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల ఆటోనగర్ బాధిత కార్మికులకు అండగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల ,(కింగ్ )

నంద్యాల ఆటోనగర్‌లో జరిగిన అక్రమాలపై గత కొంతకాలంగా బాధిత కార్మికుల తరఫున పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మరోసారి వారి సమస్యల పరిష్కారం కోసం ముందుకు వచ్చారు. ఆటోనగర్‌లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంతో బాధిత కార్మికులు మరోసారి భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసి తమ గోడును వినిపించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన కార్మికులతో కలిసి నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధితుల ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా స్టేషన్ సీఐ వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉందని భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. ప్రజాప్రతినిధిగా, బాధితుల తరఫున న్యాయం కోరుతూ వెళ్లిన తనతో సీఐ అమర్యాదకరంగా ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదును స్వీకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ భూమా బ్రహ్మానందరెడ్డి బాధిత కార్మికులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.

బాధితుల ఫిర్యాదును నమోదు చేసి, న్యాయమైన విచారణ చేపట్టే వరకు తాను వెనక్కి తగ్గబోనని ఆయన స్పష్టం చేశారు. పైస్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సీఐ ప్రవర్తనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆటోనగర్ బాధితుల ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భూమా బ్రహ్మానందరెడ్డి చేపట్టిన ధర్నాకు స్పందించిన అధికారులు ఘటనపై దృష్టి సారించి బాధితుల ఫిర్యాదును స్వీకరించి కేసు





నమోదు చేశారు. అనంతరం బాధితులకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో భూమా బ్రహ్మానందరెడ్డి తన ధర్నాను విరమించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాధిత కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆటోనగర్ బాధిత కార్మికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

## బీఎల్ఓలకు స్వయంగా శిక్షణ ఇచ్చిన జిల్లా కలెక్టర్

## అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ,(కింగ్ )

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ాజూవఎఋశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ - 2026) కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమ శిక్షణలో కలెక్టర్ స్వయంగా పాల్గొని బీఎల్ఓలకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ, క్షేత్రస్థాయి ధృవీకరణ విధానాలు, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలపై వివరంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని బీఎల్ఓలకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం ఓటరు జాబితాల రూపకల్పన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం ఎన్నికల నిర్వహణ జరుగుతుందని వివరించారు.

తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు

ఓటర్లు తప్పుడు వివరాలతో డిక్లరేషన్ ఇస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్-31 ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం లేదా అధికారిక విధుల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై సెక్షన్▪32 కింద కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.

ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ

జూన్ 15 నుంచి ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం ప్రారంభమైనప్పటికీ, అప్పటి వరకు వేచి ఉండకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి అర్హ ఓటరుకు ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

రాజకీయ పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలి

ఎన్నికల ప్రక్రియలో పనిచేసే అధికారులు పూర్తిగా తటస్థంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే భావన కలగకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు.

ఓటరు నమోదు అర్హతలపై అవగాహన

ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరసత్వం, 01-07-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కావడం, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటం వంటి అర్హతలు అవసరమని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జూలై 14 వరకు ఇంటింటి సర్వే

జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి, ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఒకే ఫారాన్ని పునరావృతంగా డిజిటలైజ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటలైజ్ చేసిన ఫారాలపై స్పష్టమైన గుర్తింపు ఉండాలని తెలిపారు.

ఫారమ్ తిరిగి రాకపోతే కారణాలు స్పష్టంగా నమోదు చేయాలి

ఎన్యుమరేషన్ ఫారమ్‌లు తిరిగి రాని సందర్భాల్లో కేవలం నాలుగు కారణాలైన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ అనే వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా

డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ఫారం▪6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం▪7 ద్వారా తొలగింపు, ఫారం▪8 ద్వారా మార్పులు లేదా నియోజకవర్గ మార్పులు చేపట్టవచ్చని వివరించారు.

సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా

అన్ని క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం పూర్తి పారదర్శకతతో సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

అవసరం లేని పత్రాలు సేకరించవద్దు

ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, పాత ఎపిక్ కార్డు వంటి పత్రాల జిరాక్స్ కాపీలు సేకరించవద్దని సూచించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు లేదా నివాస ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి స్వీకరించాలని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి

జూలై 14లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉంటుందని ఈ మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పర్యవేక్షించాలని తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూడాలని, అవసరమైతే కేంద్రాల విభజన చేపట్టాలని తెలిపారు. అయితే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు.

హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి

ఏఈఆర్ఓలు అందరూ హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సిస్టమ్ గుర్తించిన లోపాలు, వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ, ఈఆర్ఓ వెంకట శివ, నందికొట్కూరు, మిడుతూరు, పాములపాడు, కొత్తపల్లి, జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."